**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.31.12.2018.**

## <u>ఇంటిలో దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం.నెంలు. 398/2018 సెక్షన్ 380 ఐ.పి.సి.** కేసులలో నిందితుడైన పెనమలూరు, జెండాచెట్టుకు చెందిన షేక్ జానీ బాషా(20)పై ది.31.12.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

పై కేసుకు సంబంధించి విజయవాడ, కృష్ణలంక, రణదీవి నగర్ కరకట్టకు చెందిన వల్లెపు మాణిక్యాల రావు ది.29.05.2018న రాత్రి సమయంలో ఇంటి తలుపులు దగ్గరకు వేసి నిద్రిస్తుండగా తెల్లవారు జామున 2 గంటల సమయంలో ఇంటిలో అలికిడి రాగా వెంటనే మాణిక్యాల రావు లేచి చూడగా పై నిందితుడు అతనిని త్రోచి పారిపోవడం జరిగింది. ఇంటిలోని బీరువాలోని బంగారపు వస్తువులు, వెండి వస్తువులు మరియు రెండు సెల్‌ఫోన్‌లను పై నిందితుడు దొంగిలించుకుని పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై బాధితుడు వల్లెపు మాణిక్యాల రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ పి.రమేష్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు నమిత్తం సిసిఎస్ పోలీస్ వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ వై.ఎస్.రమేషు గారు దర్యాప్తులో భాగంగా నిందితుడైన పెనమలూరు, జెండాచెట్టుకు చెందిన షేక్ జానీ బాషా(20)ను ది.06.08.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఏపిపి శ్రీమతి ఆర్.గీత గారు వాదనల మేరకు నిందితుడు అయిన పెనమలూరు, జెండాచెట్టుకు చెందిన షేక్ జానీ బాషా(20)పై న్యాయస్థానంలో నేరు ఋజువు కావడంతో 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.31.12.2018న నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---